క్లుప్తంగా

వంతుల వారీగా సాగునీరు వినియోగించుకోవాలి

హుజూరాబాద్‌రూరల్: గొడవలు లేకుండా సమన్వయంతో నీటిని పారించుకోవాలని నీటి పారుదల శాఖ డీఈ ప్రశాంతి అన్నారు. నీటి పారుదల విషయంలో సోమవారం రాత్రి రెండు గ్రామాల రైతుల మధ్య ఘర్షణ జరిగిన నేపథ్యంలో బుధవారం దమ్మక్కపేట, కాట్రపల్లి రైతులతో హుజూరాబాద్ టౌన్ సీఐ కరుణాకర్, ఇరిగేషన్ అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ రైతులు దేవాదుల నీటిని వంతుల వారీగా వినియోగించుకోవాలని, ప్రతి ఒక్కరికి సాగునీరు అవసరమని, నీరు వృథా కాకుండా చూసుకోవాలన్నారు.

కాంగ్రెస్ ధర్నాకు మద్దతు కరువు


మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

ఇల్లందకుంట: బీసీలకు 42శాతం రిజర్వేషన్ అంశాన్ని పక్కదారి పట్టించి, ముస్లింలకు వందశాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ ధర్నా చేపట్టిందని, మైనార్టీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్‌ను అమలు చేయాలనుకుంటున్న కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మాజిపల్లి గ్రామంలో మాట్లాడారు. కాంగ్రెస్ ధర్నా ఉద్దేశం బీసీ హక్కుల పరిరక్షణ కాదని, ముస్లిం రిజర్వేషన్ల కోసమేనని, కాంగ్రెస్ కుటిల రాజకీయాలు ప్రజలకు అర్థమవుతున్నాయని, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతుందన్నారు. అనంతరం లక్ష్మాజిపల్లి, సిరిసేడు గ్రామాలకు చెందిన నాయకులు తాళ్ల పాపిరెడ్డి, జోడు సంపత్ కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో ఇల్లందకుంట అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి, కమలాపూర్ మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్, శోభన్‌బాబు, శ్రీనివాస్, అంతం ఎల్లారెడ్డి, రత్నాకర్, రాంబాబు, లింగారెడ్డి, రమేష్, సమ్మయ్య పాల్గొన్నారు.

ఎరువుల కొరత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే


మాట్లాడుతున్న నికేశ్

గన్నేరువరం: ఎరువుల కొరత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమేనని బీజేపీ గన్నేరువరం మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ అన్నారు. బుధవారం గన్నేరువరంలో బుధవారం మాట్లాడారు. ఎరువుల కోసం అన్నదాతలు అరిగోస పడుతుంటే ప్రభుత్వం స్పందించడం లేదని, కొందరు బ్లాక్ మార్కెట్ చేస్తున్నా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. రైతులు రోజుల తరబడి పడిగాపులు కాస్తున్న పట్టించుకోవడం లేదని, కేంద్ర ప్రభుత్వం ఎరువుల కష్టాలను తీర్చడానికి రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని పునరుద్ధరించిందని, అలాగే సబ్సిడీతో అన్ని రకాల ఎరువులను పంపిణీ చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సకాలంలో అందించడంలేదని, ఎరువుల కొరతను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అటికం రామచంద్రం, మచ్చ బాలరాజు, పుల్లెల రాము, నందికొండ సురేందర్ రెడ్డి, కాంతల శ్రీనివాస్ రెడ్డి, స్వామి రెడ్డి, నరసింహస్వామి, లక్ష్మంపతి, తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరత తీర్చండి

గన్నేరువరం: యూరియా కొరత తీర్చాలని బీఆర్ఎస్ మానకొండూర్ నియోజకవర్గ యూత్ విభాగం అధ్యక్షుడు గూడూరు సురేష్ అన్నారు. బుధవారం కరీంనగర్‌లో జిల్లా వ్యవసాయశాఖ అధికారి మహేశ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోక పోవడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా సొసైటీల ద్వారా యూరియా అందజేయాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయశాఖ అధికారి సొసైటీల ద్వారా ఎరువులు అందజేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ



శంకరపట్నం: సీపీఐ రాష్ట్ర మహాసభ పోస్టర్‌ను కేశవపట్నంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం సీపీఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆవిష్కరించారు. ఈ నెల19 నుంచి 22 వరకు రంగారెడ్డి జిల్లాలో మహాసభలు జరుగుతాయని, మహా సభలను విజయవతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కుమార్, తిరుపతి, లక్ష్మణ్, రమేశ్, సమ్మయ్య, కొంరయ్య, సంపత్ పాల్గొన్నారు.

‘బోనస్’ ఎప్పుడిస్తరో..

- యాసంగిలో సన్నరకం ధాన్యానికి బోనస్ చెల్లించని ప్రభుత్వం
- మూడు నెలలుగా రైతుల ఎదురుచూపు
- 26 వేల క్వింటాళ్లు సేకరించిన వీణవంక సొసైటీ
- పెండింగ్‌లో రూ.1.30 కోట్ల బోనస్

వీణవంక: యాసంగిలో సన్నరకం వరి పండించిన రైతులకు వానాకాలం మాదిరిగానే బోనస్ వేస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వరికోతలకు ముందు ప్రకటించారు. దీంతో బోనస్ వస్తుందనే ఆశతో రైతులు నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించారు. మూడు నెలలు గడిచినా ఇంతవరకు బోనస్ ఖాతాల్లో జమ కాకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. మరోపక్క 40 కిలోల బస్తాకు మూడు కిలోల చొప్పున మిల్లర్లు తరుగు తీసి నట్టేట ముంచారని, మద్దతు ధర దేవుడెరుగు.. ఇటు బోనస్ రాకా అటు మిల్లర్ల కోతతో నష్టపోయామని రైతులు వాపోతున్నారు. మండలంలో 26 గ్రామ పంచాయతీలు ఉండగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో 12 గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. సన్నరకం 26 వేల క్వింటాళ్లు, దొడ్డురకం 65 వేల క్వింటాళ్లు కొనుగోలు చేశారు. ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ రూ.2320 ఉండగా బోనస్‌తో కలిపి సన్నాలకు రూ.2820 ప్రభుత్వం చెల్లించాలి. ఈ లెక్కన రూ.1.30 కోట్ల బోనస్ పెండింగ్‌లో ఉందని, రెక్కల కష్టం వృథా అయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు కేవలం మద్దతు ధర మాత్రమే ఖాతాల్లో జమ అయిందని అంటున్నారు.


వీణవంకలో కొనుగోలు కేంద్రం ప్రారంభం(ఫైల్)

సీడ్ ప్లాంట్‌ను కాదని..

మండల వ్యాప్తంగా సుమారు 11వేల ఎకరాల్లో సీడ్ ప్లాంట్ ద్వారా విత్తనం సాగు చేశారు. పంట పండిన తర్వాత సీడ్ ప్లాంట్ యజమానులు ధాన్యం కల్లాల వద్ద తూకం వేసుకొని తరలిస్తుంటారు. ధాన్యం తరలించిన రెండు నెలలకు రైతులకు డబ్బులు ఇస్తుంటారు. దీంతో డబ్బుల చెల్లింపులో ఆలస్యం అవుతుండటంతో సీడ్ ప్లాంట్‌కు ధాన్యం ఇవ్వకుండా బోనస్ కలిసొస్తుందనే ఆశతో ప్రభుత్వ రంగ సంస్థలకు రైతులు ధాన్యం విక్రయించారు. బోనస్ డబ్బులు ప్రభుత్వం జమ చేయకపోవడంతో రైతులు కలవరపడుతున్నారు. సీడ్ ప్లాంట్ యజమానులు కొన్ని గ్రామాల రైతులకు బోనస్ కలిపి చెల్లించారు. ప్రభుత్వం మాత్రం వేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. సీడ్ ప్లాంట్‌కు విక్రయించినా కలిసొచ్చేదని ఘన్ముక్కుల గ్రామానికి చెందిన సంపత్ అనే రైతు వాపోయాడు. ఇప్పటికైనా ప్రభుత్వం బోనస్ డబ్బులు జమ చేయాలని రైతులు వేడుకుంటున్నారు.


గంగాధర: నివాళి అర్పిస్తున్న అధ్యాపకులు


చిగురుమామిడిలో..


జమ్మికుంటలో..

జయశంకర్‌సార్‌కు నివాళి

సాక్షినెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో బుధవారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాంజనేయ మాట్లాడుతూ.. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను తెలియజేసిన వ్యక్తి, తెలంగాణ ఉద్యమాన్ని ప్రపంచ చరిత్రకు అనుసంధానం చేసిన మహోన్నతుడని పేర్కొన్నారు. పదునైన ఆలోచనలతో తెలంగాణపై వివక్షను ఎదుర్కొనడానికి అనేక సిద్ధాంతాలను రూపొందించారని గుర్తు చేశారు. చిగురుమామిడిలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ గీకురు రవీందర్, తదితరులు పాల్గొన్నారు. ఇల్లందకుంటలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జయశంకర్‌సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. రాష్ట్ర సాధనోద్యమ భావజాల వ్యాప్తి చేసిన వ్యక్తి అనికొనియాడారు. హుజూరాబాద్ పట్టణంలోని గ్రంథాలయంలో జయంతి నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్తగా, రాష్ట్ర ఏర్పాటుకు అలుపెరగని పోరాటం చేశారని పాఠకులు గుర్తు చేసుకున్నారు. జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎండీ అయాజ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డా. రమేశ్ అధ్యక్షతన జయంతి నిర్వహించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని ఆయన సేవలను కొనియాడారు.

తల్లిపాల వారోత్సవాలు

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ వైద్యశాలలో తల్లిపాల వారోత్సవం నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యత గూర్చి వైద్యులు మౌనిక, సాయిరాజ్ వివరించారు. చిన్నపిల్లలకు తల్లిపాలతో పాటు మంచి పోషకాలతో కూడిన ఆహారం అందించాలన్నారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రాంపల్లి శ్రీనివాస్, కార్యదర్శి పాకాల మోహన్, ప్రతినిధులు గోలి మధుసూదన్‌రెడ్డి, కర్ర శ్యాంసుందర్‌రెడ్డి, ముదుగంటి రాజిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రాజిరెడ్డి, ఎంపీవో వెంకటేశ్వర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జమ్మికుంట: జమ్మికుంట మండలం వావిలాల పీహెచ్‌సీలో తల్లులు, గర్భిణులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. తల్లిపాలు బిడ్డకు అమృతమని ఆరునెలల వరకు పట్టించాలని, తద్వారా బిడ్డకు నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మౌనిక, హెల్త్ ఎడ్యుకేటర్ ఫార్మసీ ఆఫీసర్ రాజశ్రీధర్‌రావు, నర్సింగ్ ఆఫీసర్ సాయికుమార్, ఏఎన్ఎం రమ, అంగన్‌వాడీ టీచర్ రేష్మ, హజ్రత్ తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న వైద్యులు

సంక్షిప్త వార్తలు

◆ **సభ్యత్వ నమోదు**

గన్నేరువరం: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలో వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. పదోన్నతిలోని నాన్ జాయినింగ్ ఖాళీలను సీనియారిటీ అభ్యర్థులతోనే భర్తీ చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు డిమాండ్ చేశారు. పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించి ఉపాధ్యాయులకు అన్ని కేటగిరీల్లో పదోన్నతి కల్పించడం హర్షించదగిన విషయమని, ప్రాథమిక పాఠశాలల్లో పదివేల హెచ్ఎం పోస్టులను భర్తీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజమౌళి, నరసయ్య, కృష్ణమూర్తి, గన్నేరువరం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, డి. శ్రీనివాస్ రెడ్డి కొత్తపల్లి శారద, రజిత, ఎం. శ్రీలత పి. సునీత, కె. అమర్నాథ్ యాదవ్, అన్నాడి శ్రీవాణి, జి. కిషన్‌రెడ్డి, పి. సరిత తదితరులు పాల్గొన్నారు.

◆ **ఆర్థికసాయం**

గంగాధర: మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలోని పలువురికి బుధవారం మైత్రి గ్రూప్స్ చైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డి ఆర్థికసాయం చేశారు. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తాళ్ల విజయలక్ష్మి భర్త రవి గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక అప్పులు తీర్చలేక కొద్ది రోజుల క్రితం పురుగుమందు తాగాడు. ఆసుపత్రిలో చికిత్స పొంది ఇటీవల ఇంటికి వచ్చాడు. రవి ఇంటికి వెళ్లి పరామర్శించిన జయపాల్‌రెడ్డి రూ.30 వేలు అందజేశాడు. గ్రామానికి చెందిన యువకుడు పొన్నం శ్రీనివాస్ తాటి చెట్టుమీద నుంచి పడటంతో మంచానికే పరిమితమయ్యాడు. యువకుడికి ధైర్యం చెప్పడంతో పాటు రూ.20 వేలు అందించాడు.

◆ **ఎక్సైజ్ అధికారులకు వినతి**

జమ్మికుంట: బెల్ట్‌షాపులకు మద్యం అమ్ముతున్న వైన్‌షాపులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపథా, పీడీఎస్‌యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అంగడికుమార్ అన్నారు. పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో బుధవారం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఎలాంటి అనుమతి లేకుండా బెల్ట్‌షాపుల్లో బిర్యాని, ఫాస్ట్‌ఫుడ్, హోటళ్లలో గంటల తరబడి మద్యం సేవిస్తుడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధిక ధర, నాణ్యతలేని ఆహారంతో ప్రజల ఆరోగ్యం పాడు చేస్తున్నారని ఆరోపించారు. బెల్ట్‌షాపులకు మద్యం సరఫరా చేస్తున్న వైన్స్ షాపుల యజమానులపై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకుడు జగన్, పాల్గొన్నారు.

◆ **నోటీసులకు ఆదేశం**

జమ్మికుంట: ముంపు ప్రాంతాల్లో నాలాల ఆక్రమణ, కబ్జాకు పాల్పడిన వారికి నోటీసులు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ టీపీవో శ్రీధర్‌ను ఆదేశించారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని హౌజింగ్‌బోర్డు, అంబేడ్కర్‌కాలనీల్లో ముంపు ప్రాంతాలను మున్సిపల్ అధికారులతో కలిసి సందర్శించారు. హౌజింగ్‌బోర్డు కాలనీకి చెందిన వ్యక్తి ఫిర్యాదుతో నాలాలను పరిశీలించి కబ్జాకు పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. వినాయక నిమజ్జన పనులు, క్రేన్లు వెళ్లేదారులను పరిశీలించారు. మేనేజర్ రాజిరెడ్డి, ఏఈలు నరేష్, వికాస్, దీపిక, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్, సదానందం ఉన్నారు.

◆ **కుక్కల దాడిలో నెమలి మృతి**

హుజూరాబాద్: పట్టణంలోని సుధాకర్ పెట్రోల్ బంక్ సమీపంలో బుధవారం కుక్కల దాడిలో జాతీయ పక్షి నెమలి మృతి చెందింది. పాల వ్యాపారి కళేబరాన్ని అటవీశాఖ అధికారులకు అప్పగించాడు. హుజూరాబాద్‌లో కోతులు, కుక్కల బెడద ఎక్కువ కావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

◆ **కరపత్రాల పంపిణీ**

రామడుగు: మండలంలోని రంగసాయిపల్లిలో బుధవారం బీజేపీ నాయకులు హర్ ఘర్ బీజేపీ మహా సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రామడుగు సింగిల్ విండో ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు రవీందర్,శ్రీనివాసాచారి, శేఖర్, శ్రీనివాస్, రవి, శేఖర్ పాల్గొన్నారు.

◆ **రోడ్డుపై విరిగిపడిన చెట్టు**

గంగాధర: మండలంలోని మధురానగర్ శివారులో భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో బుధవారం సాయంత్రం వీచిన గాలులకు కరీంనగర్ – జగిత్యాల జాతీయ రహదారిపై భారీ చెట్టు పడిపోయింది. ట్రాఫిక్ జామ్ అవుతుందని సమాచారం తెలుసుకున్న ఎస్సై వంశీకృష్ణ, పోలీస్ సిబ్బంది రోడ్డుపై పడిపోయిన చెట్టును జేసీబీ సాయంతో పక్కకు తొలగించారు.

విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు


పూజా కార్యక్రమాల్లో పండితులు, భక్తులు

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామంలో నిర్మించిన శ్రీదుర్గామాత ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా వేదపండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను వెలిచాల ధార్మిక ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు, మాజీ జెడ్పీటీసీ వీర్ల కవిత, శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వీర్ల ప్రభాకర్ రావు, మాజీ సర్పంచ్ సరోజన భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దరఖాస్తులు పరిష్కరించాలి

చొప్పదండి: రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని ఆర్డీవో మహేశ్వర్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. వివిధ దరఖాస్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నవీన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

వీణవంక: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారపు వెంకటేశ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ మండల ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, సైన్స్ విద్యార్థులకు ల్యాబ్, ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా కంప్యూటర్లు సమకూర్చాలని డిమాండ్ చేశారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో కేశబోయిన రాముయాదవ్, పవన్‌కళ్యాణ్, లక్కీ, వంశీ తదితరులున్నారు.

న్యాయం జరిగే వరకు దీక్ష విరమించం

వీణవంక: మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామస్తులు చేపట్టిన నిరసన దీక్ష 28వ రోజుకు చేరింది. బుధవారం ఇసుక లారీలను అడ్డుకున్నారు. ఇసుక లారీలపై తాటిపత్రులు కప్పే ఉపాధి కల్పించాలని కోరుతూ దీక్ష చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎస్సై ఆవుల తిరుపతి హిమ్మత్‌నగర్ చేరుకొని గ్రామస్తులతో మాట్లాడారు. ఇసుక లారీలను అడ్డుకోవద్దని, శాంతియుతంగా ఉండాలని సూచించారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా దీక్ష విరమించమని న్యాయం జరిగే వరకు ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గెల్లు మల్లయ్య, నల్ల కొండాల్‌రెడ్డి, మ్యాక సమ్మయ్య, సంపత్‌రావు, లకోట రాజవీరు, రాజు, లోనే రాజు, వలీమహ్మద్, మోహన్ రెడ్డి, రాచర్ల సమ్మయ్య, మ్యాక రాంనర్సయ్య, కోల రమేశ్, నర్సింగరావు, రఘుపతి ఉన్నారు.

హుజూరాబాద్‌లో సర్వే

హుజూరాబాద్: కేంద్ర ప్రభుత్వం ఎన్ఎస్‌వో కేంద్ర గణాంకశాఖ సర్వే జాతీయ గణాంక పథకాల అమలులో భాగంగా దేశీయ పర్యాటక వ్యయం జాతీయ గృహ ప్రయాణాలపై అధికారులు బుధవారం సర్వే నిర్వహించారు. పర్యటన వ్యయ సమాచారం ఆధారంగా వస్తువుల సేవలను కొలిచేందుకు శాటిలైట్ అకౌంటెంట్‌తో ట్రావెల్ టూరిజం డెవలప్‌మెంట్ ఇండెక్స్ రూపొందించి పర్యాటక మంత్రిత్వ శాఖకు అందిస్తామని అధికారులు తెలిపారు.

ఢిల్లీ ధర్నాలో జిల్లా నేతలు



కరీంనగర్‌కార్పొరేషన్: బీసీ బిల్లు సాధనకు బుధవారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ధర్నాకు ఉమ్మడి జిల్లా నేతలు హాజరయ్యారు. రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఇల్లందకుంట: మండలంలోని మల్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం నిర్మాణ పనులు నిధులు మంజూరు కాక ఆగిపోయాయి. అన్నదాతల శ్రేయస్సు కోసం 2018లో ఎరువులు, విత్తనాల నిల్వ కోసం గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం మొదలు పెట్టారు. గోడల వరకే పనులు జరిగాయని, సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యేలా గోదాం నిర్మాణ పనులు పూర్తి చేయించి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
శివకుమార్, పంచాయతీరాజ్ ఏఈ, ఇల్లందకుంట నం.6301538145

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి


అవగాహన కల్పిస్తున్న ఎస్సై తిరుపతి


అవగాహన కల్పిస్తున్న శైలజ

వీణవంక: సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఆవుల తిరుపతి అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీలో బుధవారం సైబర్ జాగృతి దివస్‌ను పురస్కరించుకొని సైబర్ క్రైమ్, కమ్యూనికేషన్ స్కిల్స్, డ్రగ్స్ నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండకుంటే కుటుంబాలు నాశనమవుతున్నాయని, అపరిచితులు కనబడితే డయల్ 100 సమాచారమివ్వాలని, అసభ్యంగా ప్రవర్తిస్తే తల్లిదండ్రులు లేదా పోలీసులకు చెప్పాలని సూచించారు.

గంగాధర: సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, యువత అప్రమత్తంగా ఉండటంతో పాటు ఇంట్లోవాళ్లకు అవగాహన కల్పించాలని ఎస్సై వంశీకృష్ణ సూచించారు. మండలంలోని మధురానగర్ చౌరస్తాలోని తెలంగాణ మైనారిటీ గురుకుల విద్యాలయం విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. వ్యాపారం, పెట్టుబడి, పార్ట్‌టైం ఉద్యోగం, లోన్ యాప్‌ల ద్వారా ఎలా మోసం చేస్తారో వివరించారు. డిజిటల్ ప్రపంచంలో మనల్ని మనం ఎలా రక్షించుకోవాలో తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వారుణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై...

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ జెండర్ జిల్లా కోఆర్డినేటర్ శైలజ విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, టీజింగ్, భావోద్వేగాల నియంత్రణ, గృహ హింస, బాలల హక్కులు వాటి పరిరక్షణ, చైల్డ్‌లైన్ ఆవశ్యకత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో భూపతి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం


పరీక్షలు చేస్తున్న డాక్టర్ ఫర్హానుద్దీన్, సిబ్బంది



పరీక్షలు చేస్తున్న డాక్టర్ తులసీదాస్

జమ్మికుంట: మున్సిపల్ పరిధి సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో బుధవారం వావిలాల పీహెచ్‌సీ డాక్టర్ ఫర్హానుద్దీన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పరీక్షలు చేసి మందుల పంపిణీ చేశారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన, జాగ్రత్తలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లచ్చయ్య, వైస్ ప్రిన్సిపల్ రామ్‌సింగ్, డా. శ్రీధరాచారి, సూపర్‌వైజర్లు రత్నకుమారి, సదానందం, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం రజిత, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో..

ఇల్లందకుంట: మండలంలోని శ్రీరామసాయి సేవాట్రస్ట్ వృద్ధాశ్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చందు ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్య సిబ్బంది ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వృద్ధులకు వివిధ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ తులసీదాస్, పల్లె దావఖాన డాక్టర్ కళ్యాణ్, సీహెచ్‌వో శ్యామల, రోజారాణి, ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

చొప్పదండి: లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆధ్వర్యంలో బుధవారం రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ వద్ద ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా 320 జీ మొదటి ఉపగవర్నర్ మోర భద్రేశం హాజరయ్యారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ద్వారా పేదలకు సేవ చేయడం మాత్రమే కాకుండా హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారున. వైద్యశిబిరంలో 70 మందికి పరీక్షలు చేసి పలువురిని ఆపరేషన్ కోసం ఆసుపత్రికి తరలించామని అధ్యక్షుడు తొడుపునూరి సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ కొల్లూరి జితేందర్, చింతల రవి, సిరిపురం రాజు, మామిడి రాజేశ్ పవార్, కొల్లూరి ఆనందం, వల్లాల కృష్ణహరి, రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ చింతా ప్రభాకర్ పాల్గొన్నారు.

గద్దర్ వర్ధంతి

హుజూరాబాద్: తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ వెన్నెలగద్దర్ ఆదేశాల మేరకు పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా సమీపంలో వడ్లకొండ అనిల్ కుమార్ కళాబృందం ఆధ్వర్యంలో బుధవారం గద్దర్ వర్ధంతి నిర్వహించారు. గద్దర్ పాటలు పాడుతూ స్మరించుకున్నారు. అలాగే తెలంగాణ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ముక్కెర రాజు, తెలంగాణ సాంస్కృతిక సమాఖ్య, అధ్యక్షులు శనిగరం బాబ్జీ,ఆవు నూరి కోమల,మహాదేవుని శ్రీధర్,తుమ్మనపల్లి రాజు,ఎర్ర సురేష్,దొగ్గల శ్రీధర్,రావుల తిరుపతి,రావుల సాయికుమార్, తిరుపతి ఉన్నారు.